


మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

శుక్రవారం 26 జూన్ 2026 | ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం | పేజీలు :- 3




## యువత సైబర్ నేరాలు మా యొక్క ద్రవ్యాల కు దూరంగా ఉండాలి







భానుపురి /సూర్యాపేట ప్రతినిధి

అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మహిళ, శిశు, దివ్యాంగుల ఽ వయోవృద్ధుల సంక్షేమ శాఖ, జిల్లా పోలీస్ , ఎక్సైజ్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల హాల్‌లో జిల్లా స్థాయి అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ముఖ్య అతిథిగా హాజరై, యువత సైబర్ నేరాలు మాదకద్రవ్యాల బానిసత్వానికి దూరంగా ఉండాలని, ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. జిల్లా ఎస్పీ కె నరసింహ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్, గంజాయి వంటి వ్యసనాలకు దూరంగా ఉండి యోగా, ధ్యానం, క్రీడలపై దృష్టి పెట్టాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా సంక్షేమ అధికారి కె. నరసింహారావు మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించగా, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వెంకటరమణ జీవిత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐ వెంకటయ్య, ఎక్సైజ్ అధికారులు, కళాశాల అధ్యాపకులు, మెడికల్, నర్సింగ్ ఇంటర్ విద్యార్థులు పాల్గొన్నారు.




## తిరుమలగిరి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బెలిదె శ్రీనివాసులు కు ఘన సన్మానం

భానుపురి /తిరుమలగిరి



ఇటీవల జరిగిన సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఎన్నికల్లో అధ్యక్షుడిగా గెలుపొందిన బెలిదె శ్రీనివాసులు ను తిరుమలగిరి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తాటిశెట్టి రమేష్ ఆధ్వర్యంలో గురువారం తిరుమలగిరి మండలకేంద్రంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సూర్యాపేటలో ఆర్యవైశ్యులకు బెలిదె శ్రీనివాసులు చేస్తున్న సేవా కార్యక్రమాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్యుల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అనంతరం మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పసుమర్తి సత్యనారాయణ, దామెర ఉపేందర్, ఇమ్మడి యాదగిరి, బుక్క సత్యనారాయణ, ఎర్రం వెంకన్న, హాయగ్రీవమూర్తి, దారం వెంకన్న, రేపాక సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా ప్రత్యేక సర్వే ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్





భానుపురి /సూర్యాపేట ప్రతినిధి

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా గురువారం నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే ప్రక్రియను సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న సర్వే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ గురువారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఇంటి ఇంటికి వెళ్లి నిర్వహిస్తున్న సర్వే ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్, ప్రతి ఓటరుకు రెండు ఫారాలు అందజేయడంతో పాటు బీఎల్ఓలకు అవసరమైన సమాచారాన్ని స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. ఓటరు వివరాల్లో ఏవైనా తప్పులు ఉన్నట్లయితే సంబంధిత బీఎల్ఓకు తెలియజేసి సరిచేసుకోవాలని ప్రజలకు సూచించారు. అలాగే, కావాలని తప్పుడు సమాచారం అందించిన వారి విషయంలో ఫారంలో పొందుపరిచిన నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ఓటరు జాబితా పారదర్శకంగా, ఖచ్చితత్వంతో రూపొందేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవరావు, డిప్యూటీ తహసీల్దార్ లాలు, బీఎల్ఓ బంగారు పద్మ, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డులో వ్యర్థాల శుద్ధి ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్





భానుపురి /సూర్యాపేట రూరల్

గురువారం బాలెంల గ్రామ పరిధిలోని మున్సిపల్ డంపింగ్ యార్డును జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సందర్శించి తనిఖీ చేశారు. డంపింగ్ యార్డులో తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి ఏ విధంగా శుద్ధి చేస్తున్నారో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇటీవల ఏర్పాటు చేసిన బయో మైనింగ్ యంత్రం పనితీరు, దాని ద్వారా తడి, పొడి వ్యర్థాలను ఎలా శుద్ధి చేస్తున్నారనే అంశాల పై అధికారులతో చర్చించారు. డంపింగ్ యార్డు పరిసరాల్లో పేరుకుపోయిన తడి చెత్తను త్వరగా శుద్ధి చేయాలని, ఎటువంటి చెత్త నిల్వ ఉండకుండా పరిశుభ్రతను నిరంతరం నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజారోగ్య పరిరక్షణకు పరిశుభ్రమైన వాతావరణం అత్యంత అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి సోమయ్య, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, మున్సిపల్ ఇంజినీరింగ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ఎలక్ట్రిక్ వాహనాలే భవిష్యత్

భానుపురి /సూర్యాపేట టౌన్



పెరుగుతున్న ఇంధన ధరలు, వాతావరణ కాలుష్యానికి చెక్ పెట్టాలంటే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించాలని ప్రముఖ నటుడు ఆకవరపు లోహిత్ కుమార్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైఎల్ఆర్ ఈ-బైక్ షోరూంను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డీజిల్, పెట్రోల్ ధరలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాల వైపు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఎలక్ట్రిక్ బైక్‌ల వినియోగం వల్ల ఇంధన వ్యయం తగ్గడమే కాకుండా పర్యావరణ కాలుష్యం కూడా గణనీయంగా తగ్గుతుందని తెలిపారు.నాణ్యమైన సేవలు, వినియోగదారులకు అందుబాటు ధరలు, అమ్మకాల అనంతర సేవలతోనే ఏ సంస్థ అయినా ప్రజల మన్ననలు పొందగలదని పేర్కొన్నారు. వినియోగదారుల విశ్వాసాన్ని సంపాదించేందుకు షోరూం యాజమాన్యం ఉత్తమ సేవలను అందించాలని సూచించారు.ఎలక్ట్రిక్ వాహనాలు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, యువత ఎక్కువగా ఈ-వాహనాల వైపు మొగ్గు చూపడం సంతోషకరమని అన్నారు. ప్రభుత్వం కూడా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. షోరూంలో అందుబాటులో ఉన్న ఆధునిక ఈ-బైక్ మోడళ్లను పరిశీలించిన లోహిత్ కుమార్, సంస్థ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, తోట శ్యాం ప్రసాద్,వెంకటేశ్వరరావు, గంగ లింగారెడ్డి, గాలి శ్రీనివాస్, దేవిరెడ్డి రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, వాసు, నిర్వాహకులు వాస లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట ఆర్యవైశ్య మహాసభ పట్టణ ఉపాధ్యక్షులు గా కక్కిరేణి ప్రసాద్ నియామకం

భానుపురి /సూర్యాపేట కల్చరల్



సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు గా కక్కిరేణి ప్రసాద్ నియామకమయ్యారు. ఈ మేరకు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం లో సూర్యాపేట పట్టణ అధ్యక్షుల చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి సేవాసమితి జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి దేవర్శెట్టి నాగరాజు, కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్ లతోపాటు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

## పెంచిన ఆటో చార్జీలకు ప్రజలంతా సహకరించాలి





**-ఈ నెల 26 నుండి లోకల్ ఆటో చార్జీలు 30 రూపాయలు**

భానుపురి /సూర్యాపేట టౌన్

పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగిన నేపథ్యంలో తప్పని పరిస్థితుల్లో ఆటో చార్జీలు పెంచడం జరుగుతుందని ప్రజలంతా సహకరించాలని సూర్యాపేట పట్టణ ఆటో జేపీసీ బి ఆర్ టి యు, ఐ ఎన్ టి సి నాయకులు తెలిపారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో లోకల్ ఆటోలు బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు పాల్గొని మాట్లాడుతూ 2019 నుండి 20 రూపాయలు చార్జి తీసుకోవటం జరిగిందని, అప్పటినుండి ఇప్పటివరకు పెట్రోల్ డీజిల్ ధరలతోపాటు ఆటో స్పేర్ పార్ట్స్, ఇంజన్ ఆయిల్, మెకానికల్ చార్జీలు, టైర్ పంచర్ రేట్లు పెరగడంతో ఆర్థిక భారం అవుతున్నందున తప్పనిసరి పరిస్థితిలో గతంలో ఉన్న 20 రూపాయలకు కేవలం పది రూపాయలు మాత్రమే పెంచి 30 రూపాయలు చేయడం జరిగిందని తెలిపారు. ఈనెల 26 శుక్రవారం నుండి ఆటో చార్జీలు అమలులోకు వస్తున్నందున ప్రజలు సహకరిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## ఆధునిక ప్రింటింగ్ సేవలతో ముందుకు సాగాలి






**-శ్రీ రామ లక్ష్మణ్ ఫ్లెక్సీ ప్రింటింగ్ షాప్ ప్రారంభం**

భానుపురి /సూర్యాపేట టౌన్

ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ నాణ్యమైన ప్రింటింగ్ సేవలు అందించడం ద్వారా వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఖదీర్ యాడ్స్ నిర్వాహకులు ఖదీర్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రామ లక్ష్మణ్ ఫ్లెక్సీ ప్రింటింగ్ షాప్ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. నేటి డిజిటల్ యుగంలో వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఆధునిక ప్రింటింగ్ సేవలు అందించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. నాణ్యత, సమయపాలన, వినియోగదారుల సంతృప్తిని లక్ష్యంగా చేసుకుని పనిచేస్తే ప్రజల మన్ననలు పొందడంతో పాటు వ్యాపారం కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రాంత ప్రజలకు అందుబాటు ధరల్లో అత్యుత్తమ ఫ్లెక్సీలు, బ్యానర్లు, డిజిటల్ ప్రింటింగ్ సేవలు అందించాలని సూచించారు. వినియోగదారుల విశ్వాసమే ఏ వ్యాపారానికైనా బలమని, దానిని నిలబెట్టుకునే విధంగా సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫరీద్, శేఖర్, మధు, రమేష్, శంకర్, జానకిరాములు, ప్రకాష్, చారి, నిర్వాహకులు లూనావత్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మీలా సత్యనారాయణ కు నివాళులు

భానుపురి /సూర్యాపేట రూరల్




సూర్యాపేట పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ స్వాతంత్ర్యసమర యోధులు,సుధాకర్ పీవీసీ అధినేత, మోక్ష గుండం విశ్వేష్వరయ్య అవార్డు గ్రహీత మీలా సత్యనారాయణ వర్ధంతి సందర్భంగా గురువారం మీలా తోటలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కోశాధికారి ఆయన విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు షాదం దామన్న,జిల్లా మైనారిటీ నాయకులు ఇస్రర్ అహ్మద్ ల తో కలిసి వారు మాట్లాడుతూ మాజీ మంత్రి దివంగత రాంరెడ్డి దామోదర్ రెడ్డి అండదండలతోనే రెండు పర్యాయాలు సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైనారని,అంతే కాకుండా దామన్న ఆదేశాల మేరకు పట్టణంలో సుమారు ఐదువేల ఇందిరమ్మ ఇండ్లు, బడుగు బలహీన వర్గాల వారికి మంజూరు చేశారని, సూర్యాపేట పట్టణానికి దోసపహాడ్ ద్వారా కృష్ణా జలాలను అందించిన ఘనత మీలా గారికే దక్కుతుందని అన్నారు. దామన్న సహకారం తో పట్టణం లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశారని తెలియచేశారు.అంతే కాకుండా వృత్తి పరంగా చిన్న వ్యాపారవేత్త స్థాయి నుండి పారిశ్రామిక వేత్త గా ఎదిగి తన మానస పుత్రిక అయినటువంటి సుధాకర్ పీవీసీ ఇండస్ట్రీస్ ను దేశంలోనే అత్యున్నత స్థాయిలో నిలబెట్టారని తెలిపారు.సుధా బ్యాంకు చైర్మన్ గా మారుతీ స్కూల్ చైర్మన్ గా, లయన్స్ కంటి హాస్పిటల్ చైర్మన్ గా సేవలందించి వాటి అభివృద్ధి కి తోడ్పడ్డారు అని కొనియాడారు.

## మతసామరస్యానికి ప్రతీక మొహర్రం

భానుపురి /సూర్యాపేట కల్చరల్





సూర్యాపేట పట్టణంలోని మొహర్రం పండుగ సందర్భంగా 39 వ వార్డులోని పీర్ల కొట్టం ఇమామే ఖాసీం, పెద్ద తల్లి సవర్ లు మొహర్రం పండుగ త్యాగానికి, మానవత్వానికి మతసామరస్యానికి ప్రతీక అని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పేర్కొన్నారు. పీర్ల పండుగగా పిలువబడే ఈ వేడుకలు కులమతాలకు అతీతంగా ప్రజలందరినీ ఏకం చేస్తాయని, సోదరభావాన్ని పెంపొందిస్తాయని సర్వోత్తమ్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు సర్వోత్తమ్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. మొహర్రం అనేది కేవలం ఒక మతపరమైన వేడుక మాత్రమే కాకుండా, సమాజంలో శాంతి, సామరస్యాలు వెల్లివిరిసేలా స్ఫూర్తినిస్తుందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణతో పాటు దేశంలోని అనేక ప్రాంతాల్లో మొహర్రం మతాలకు అతీతంగా జరుపుకుంటారు. హిందూ, ముస్లిం, ఇతర మతాల ప్రజలు కలిసి పీర్ల ఊరేగింపుల్లో పాల్గొని పరస్పర గౌరవం, సోదరభావాన్ని చాటుతారు. అందుకే మొహర్రం మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిందన్నారు. అనంతరం ముజావార్లు పీర్లకొట్టము నూతన నిర్మాణం గురించి కోరగా జిల్లా మంత్రివర్యులు ఉత్తమన్న తో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.

## స్వర్ణకారుల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి







భానుపురి/ సూర్యాపేట కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర సాధనలో విశ్వబ్రాహ్మణ స్వర్ణకారుల పాత్ర ఎంతో గణనీయమైనదని స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడు తొగిటి మురళి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.స్వర్ణకారులు తరతరాలుగా సంప్రదాయ వృత్తిని కొనసాగిస్తూ సమాజానికి సేవలందిస్తున్నప్పటికీ, నేడు వారి పరిస్థితి రోజురోజుకూ దిగజారిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. భారీ పెట్టుబడులతో కార్పొరేట్ సంస్థలు జ్యువెలరీ షాపులను ఏర్పాటు చేసి ఆర్భాటమైన, మోసపూరిత ప్రకటనలతో వినియోగదారులను ఆకర్షిస్తున్నాయని, దీంతో సంప్రదాయ స్వర్ణకారుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడుతోందన్నారు. స్వర్ణకారుల అభ్యున్నతి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలక మండలిని నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే జీఓ 272ను సవరణ చేసి పటిష్టంగా అమలు చేయడం ద్వారా దొంగ బంగారం రికవరీ కేసుల పేరుతో స్వర్ణకారులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల నుంచి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.అదే విధంగా 50 సంవత్సరాలు దాటిన స్వర్ణకారులకు నెలకు రూ.5,000 సామాజిక పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా రెవెన్యూ అధికారి డి. ప్రేమ్ రాజుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ సలహాదారులు నారాయణదాసు రామాచారి, ప్రధాన కార్యదర్శి చోల్లేటి దేవేంద్ర చారి, కోశాధికారి బాణాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నిత్య శ్రామికుడుమీలా సత్యనారాయణ జీవితం ఆదర్శనీయం

**-సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**

భానుపురి /సూర్యాపేట టౌన్



తెలుగు రాష్ట్రాల పారిశ్రామిక రంగంలో తనదైన ముద్ర వేసిన ప్రముఖ పారిశ్రామికవేత్త, సుధాకర్ పివిసి సంస్థ వ్యవస్థాపక అధినేత, వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించిన దార్శనికుడు మీలా సత్యనారాయణ అని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. గురువారం సుధాకర్ పి వి సి అధినేత మీలా సత్యనారాయణ 7వ వర్ధంతి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సంస్థ ప్రధాన కార్యాలయంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ కుటుంబ నేపథ్యం నుండి ఉపాధ్యాయుడిగా జీవితాన్ని ప్రారంభించి, కష్టాన్ని నమ్ముకొని పారిశ్రామిక రంగంలో విశిష్ట స్థానాన్ని సంపాదించిన మీలా సత్యనారాయణ సుధాకర్ పివిసిని దేశంలోనే ప్రముఖ సంస్థలలో ఒకటిగా తీర్చి దిద్దాడని అన్నారు. నాణ్యత, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను సంస్థ అభివృద్ధికి పునాదులుగా నిలిపి, వేలాది కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపారని గుర్తు చేశారు. వ్యాపారవేత్తగా మాత్రమే కాకుండా సూర్యాపేట పట్టణానికి రెండుసార్లు మున్సిపల్ చైర్మన్ గా పనిచేసి సూర్యాపేట పట్టణ అభివృద్ధికి ఎంతో సేవ చేశారని అన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ఆయన విశేష కృషి చేశారని అన్నారు. విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, తాగునీటి సౌకర్యాల కల్పన వంటి అనేక రంగాల్లో సేవలందించి సమాజంలో చెరగని ముద్ర వేశారని అన్నారు. పరిశ్రమల అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమమే నిజమైన అభివృద్ధి అని ఆయన విశ్వసించేవారని గుర్తు చేశారు. ఆయన చూపిన దారిలో నేడు సుధాకర్ పివిసి సంస్థ మరింత అభివృద్ధి చెందుతూ దేశవ్యాప్తంగా గుర్తింపు పొందడం ఆయన దూరదృష్టికి నిదర్శనం అన్నారు. యువ పారిశ్రామికవేత్తలకు ఆయన జీవితం స్ఫూర్తిదాయకమమని అన్నారు.మీలా సత్యనారాయణ ఆశయాల సాధనకు కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ పివిసి ఎండి మీలా మహాదేవ్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెళ్లి సైదులు కోట గోపి చెరుకు ఏకలక్ష్మి, కిరాణా ఫ్యాన్సీ మర్చంట్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు బొమ్మిడి లక్ష్మీనారాయణ, సుధాకర్ పివిసి మేనేజర్ శర్మ,సిపిఎం జిల్లా నాయకులు జె. నరసింహారావు, సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ ఊర రామమూర్తి జన్మదిన వేడుకలు



డాక్టర్ రామమూర్తి నివాసంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు




కాసర బాధ మూగ చెవిటి పాఠశాలలో అన్నదానం చేస్తున్న డాక్టర్ రామమూర్తి యాదవ్



ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న మిత్రులు..



జిల్లా కాంగ్రెస్ నాయకులు సాజిద్ ఖాన్ ఆధ్వర్యంలో ఖమ్మం రోడ్డు చౌరస్తా లో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఏఐసిసి నాయకులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,



18 వ వార్డ్ ప్రజల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో డాక్టర్ రామమూర్తి యాదవ్..



డాక్టర్ రామమూర్తి యాదవ్ నివాసంలో జర్నలిస్టుల సన్మానం






డాక్టర్ రామమూర్తి యాదవ్ నివాసంలో దిగుమతి హమాలీల సన్మానం



పబ్లిక్ క్లబ్ లోని షటిల్ ఆడిటోరియంలో డాక్టర్ రామమూర్తికి సన్మానం

## మీలా సత్యనారాయణ జీవితం నేటి యువతకు ఆదర్శం

**-సుధాబ్యాంకు ఎండి పెద్దిరెడ్డి గణేష్, వైస్ చైర్మన్ కక్కిరేణి చంద్రశేఖర్**

భానుపురి /సూర్యాపేట టౌన్

సుధాకర్ పివిసి వ్యవస్థాపకులు సుధా బ్యాంక్ వ్యవస్థాపక చైర్మన్ స్వర్గీయ మీలా సత్యనారాయణ ఏడవ వర్ధంతి సందర్భంగా సుధా బ్యాంకు పాలకవర్గం సిబ్బంది ఆయనకు గురువారం ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సుదాబ్యాంక్ ఆడిటోరియంలో బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బ్యాంక్ ఎండి పెద్దిరెడ్డి గణేష్, వైస్ చైర్మన్ కక్కిరేణి చంద్రశేఖర్ లు మాట్లాడుతూ స్వర్గీయ మీలా సత్యనారాయణ వ్యాపార రంగంలో అనేక ఆటుపోట్లను ఎదుర్కొని, కష్టాలు, నష్టాలు అనుభవించి వ్యాపారవేత్త అనంతుల జనార్దన్ తో కలిసి సుధాకర్ పివిసి కంపెనీని స్థాపించారని, సుధాకర్ పివిసి కంపెనీని దేశంలో ఒక ప్రముఖ సంస్థగా నిలిపారని కొనియాడారు. మీలా సత్యనారాయణ సుధాకర్ పివిసిని స్థాపించి వందల మందికి ఉపాధిని కల్పించారని, లయన్స్ హాస్పిటల్ నిర్మాణంలోనూ ఆయన కీలకపాత్ర పోషించారని అన్నారు. సూర్యాపేట పట్టణంలో అనేకమంది వ్యాపారవేత్తలకు ఆయన మార్గదర్శిగా నిలిచారని అన్నారు. రాజకీయ రంగంలో సూర్యాపేట మున్సిపాలిటీ చైర్మన్ గా రెండు సార్లు పనిచేశారని, సూర్యాపేట పట్టణ అభివృద్ధిలో వారి సేవలు మరువలేనివని అన్నారు. వారి



జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నేటి యువత జీవితంలో ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధాబ్యాంక్ డైరెక్టర్లు ఏపూరి శ్రవణ్, అప్పం శ్రీనివాసరావు,పటేల్ నర్సింహ రెడ్డి, తోట శ్యాంప్రసాద్ , మాజి డైరెక్టర్ లు పొనుగోటి నిర్మల, భోనగిరి భాస్కర్ , అడ్వకేట్ శశిధర్, యానాల యాదగిరి రెడ్డి, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) పేరుతో ఓటు హక్కులను హరించే చర్యలను విరమించాలి


భానుపురి /సూర్యాపేట టౌన్

కేంద్ర ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) కార్యక్రమం పేరుతో కోట్లాది మంది పేదలు, వలస కార్మికులు, గిరిజనులు, దళితులు, మైనారిటీలు అట్టడుగు వర్గాల ఓటు హక్కులు ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడిందని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల జాబితాల్లో పేర్ల సవరణ, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన వారి పేర్ల తొలగింపు వంటి ప్రక్రియలు పారదర్శకంగా జరగాల్సిన అవసరం ఉందన్నారు.ప్రస్తుతం అమలు చేస్తున్న సర్ విధానం అనేక సందేహాలకు తావిస్తోందని అన్నారు.దేశంలోని పలు రాష్ట్రాలలో ప్రతిపక్ష పార్టీలు, ప్రజాస్వామ్య శక్తులు ఈ ప్రక్రియలో అక్రమాలు జరిగే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయన్నారు. ఓటరు జాబితాల ప్రక్షాళన పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించబడకుండా ఎన్నికల సంఘం పూర్తి పారదర్శకతతో వ్యవహరించాల నిసూచించారు.ప్రతి ఓటరికి తగిన సమాచారం అందించి, అభ్యంతరాలు తెలిపేందుకు తగినసమయం ఇవ్వాలన్నారు. ప్రజల ఓటు హక్కును హరించే విధంగా ఎలాంటి చర్యలు చేపట్ట రాదన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత ప్రాథమిక రాజ్యాంగ హక్కు అని గుర్తు చేశారు. అందువల్ల ఎన్నికల సంఘం రాజకీయ పక్షాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని, ప్రజల్లో అనుమానాలకు తావులేకుండా సర్ ప్రక్రియను నిర్వహించాలని కోరారు.ఎన్నికల జాబితాల సవరణ పేరుతో ప్రజాస్వామ్య హక్కులపై దాడి జరిగితే సిపిఎం తీవ్రంగా ప్రతిఘటిస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి




ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడాలని, ప్రజలకు ఇబ్బందులు కలిగించే నిబంధనలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి పాల్గొన్నారు.

## యలగబోయిన మధు యాదవ్ ఆధ్వర్యంలో డాక్టర్ రామ్మూర్తి యాదవ్ జన్మదిన వేడుకలు



భానుపురి /సూర్యాపేట టౌన్



జిల్లా కాంగ్రెస్ నాయకులు యలగబోయిన మధు యాదవ్ ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు 18 వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో గురువారం జిల్లా కాంగ్రెస్ నాయకులు యలగబోయిన మధు యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శాలువతో సన్మానించి బొకే అందజేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య వృత్తిలో పేదలకు వైద్యం అందిస్తూ ఎంతోమంది ప్రాణాల్ని కాపాడిన ఘనత రామ్మూర్తి యాదవ్ కు దక్కుతుందన్నారు. సుదీర్ఘకాలం వైద్య వృత్తిలో కొనసాగుతూ రాజకీయ రంగంలో రాణించడం హర్షణీయమన్నారు. భవిష్యత్తులో ఉన్నతమైన పదవులు పొందాలని, భగవంతుని ఆశీస్సులతో సంపూర్ణ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మర్యాద సైదులు యాదవ్, లింగమంతుల దేవస్థానం చైర్మన్ పోలెబోయిన నరసయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు